క్లుప్తంగా

కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ

నారాయణఖేడ్: తెలంగాణ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఖేడ్‌లోని ఆర్డీఓ కార్యాలయం పక్కన ఉన్న పాత ఐకేపీ కార్యాలయంలో విద్యార్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షణా కేంద్రం ఇన్‌చార్జి జైపాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీసీఏ, పీజీడీసీఏ, డీటీపీ, హెచ్ఎంఎల్, ఫోటోషాప్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి శిక్షణ ప్రారంభ మవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 7036255867, 9573398748, 7569688627 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎల్‌ఓసీ అందజేత

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని రెడ్డిఖానాపూర్ గ్రామానికి చెందిన బల్లి నాగరాణికి ప్రభుత్వం నుంచి మంజూరైన ఎల్‌ఓసీని ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటుంబానికి మంగళవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక


జోగిపేట(అందోల్): అందోలు నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

యువకుడి అదృశ్యం


లవన్‌కుమార్

జిన్నారం(పటాన్‌చెరు): హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తానని చెప్పి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిన్నారం మండల పరిధిలోని బొల్లారంలో నివాసం ఉంటున్న గంగాధర్ కుమారుడు లవన్‌కుమార్ ఉద్యోగం చేస్తానని చెప్పి ఈ నెల 11న హైదరాబాద్‌కు వెళ్లాడు. అప్పటి నుంచి నేటి వరకు లవన్‌కుమార్ ఇంటికి రాలేదు. దీంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు లవన్‌కుమార్ కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అతడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. లవన్‌కుమార్ సమాచారం తెలిపిన వారికి రూ.50వేల బహుమానం ఇస్తామని కౌన్సిలర్ సుజాత, స్థానిక నాయకుడు మహేందర్‌రెడ్డి ప్రకటించారు.

తండ్రి అదృశ్యంపై ఫిర్యాదు


షేక్ బాజీ షాహిద్

పటాన్‌చెరు టౌన్: తండ్రి అదృశ్యంపై కుమారుడు ఫిర్యాదు చేసిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. అమీన్‌పూర్‌కు చెందిన షేక్ బాజీ షాహిద్(55) ఈ నెల 18వ తేదీ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎంతవెతికినా ఆచూకీ లభించలేదు. తండ్రి అదృశ్యంపై కుమారుడు షేక్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

కంగ్టి(నారాయణఖేడ్): పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ముస్తాక్‌అలీ రైతులకు సూచించారు. ఖేడ్ మండల పరిధిలోని బాన్సువాడ గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సరఫరా చేసిన టీకాలను ఉచితంగా వేశారు. ఈ శిబిరంలో 56 తెల్లజాతి (ఆవులు, ఎడ్లు)పశువులకు, 65 నల్ల జాతి(గేదెలు) పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సమీర్, రైతులు పాల్గొన్నారు.

ఆలయ ఉత్సవ కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులు

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని షేర్‌ఖాన్‌పల్లి శివారులోని పలుగుమీది నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవ కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా షేర్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కమ్మరి నరసింహచారిని నియమించారు. అదే గ్రామానికి చెందిన లక్ష్మణ్, పటేల్ దశరథ, కనిగిరి స్వామి, కోటగల్ల స్వరూప, రాయ్యపల్లి గ్రామానికి చెందిన గొడుగు శంకరయ్య, ధర్మకర్తలుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఈవో శశిధర్, దేవాలయ ప్రధాన అర్చకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చకాయ సాగు.. లాభాలు బాగు

- అంతర పంటలపై రైతుల ఆసక్తి
- అధిక విస్తీర్ణంలో సంప్రదాయ పంటల సాగు
- ఉద్యానవన సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన


రంజోల్ గ్రామంలో పుచ్చకాయ పంటను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు (ఫైల్)

జహీరాబాద్ టౌన్: రైతులు సంప్రదాయ పంటలైన చెరకు, పత్తి, సోయా, శనగ, గోధుమ పంటలతో పాటు జామ, శనగ, జొన్న, గోధుమ పంటలను సాగు చేస్తున్నారు. ఈ పంటలతో పాటు రెండు సీజన్లలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతోటల సాగు వైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ లాభాలు ఇచ్చే పంటలను పండిస్తున్నారు. మామిడి, పుచ్చకాయ, మస్కిమిలన్ లాంటి పండ్ల తోటలను సైతం రైతులు పెంచుతున్నారు. ఎండాకాలంలో ప్రజలు ఎక్కువగా వినియోగించే వాటర్ మిలన్ పంటకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండడంతో దీని విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. ఈ సంవత్సరం జిల్లాలో 91 ఎకరాలు అత్యధికంగా జహీరాబాద్ ప్రాంతంలో 70 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఈ ప్రాంతంలో రైతులు మెలోడి 1358 హైబ్రిడ్ రకంతో పాటు ఐఏఎస్ వారు పరిచయం చేసిన ఆర్కా శ్యామ రకాన్ని సాగు చేస్తున్నారు.

ఆర్కా శ్యామ విత్తనాల పంపిణీ

ఉద్యానపంట విత్తనాల కొనుగోలు ఖరీదుతో కూడుకున్నది. వీటిలో అత్యధికం హైబ్రిడ్ రకాలు కావడంతో పెట్టుబడి అధికంగా ఉంటుంది. బెంగళూరులోని భారతీయ ఉద్యాన పంటల పరిశోధన సంస్థ (ఐఏఎస్) వారు కొత్తరకాల విత్తనాల అభివృద్ధిపై దృష్టిపెట్టి పుచ్చకాయలో ఆర్కా శ్యామ కొత్త రకాన్ని పరిచయం చేసింది. ఈ విత్తనంతో హైబ్రిడ్ కన్నా అధిక దిగుబడి వస్తుంది. ఒక్కొక్క కాయ 3 కిలోల బరువు ఉంటుంది. మార్కెట్‌లో అమ్మడానికి కూడా సులభంగా ఉంటుంది. విత్తన పెట్టుబడి కూడా చాలా వరకు తగ్గుతుంది. హైబ్రిడ్‌తో సమానంగా పంట దిగుబడి వస్తుంది. చెక్కర శాతం 12 నుంచి 15 వరకు ఉంటుందన్నారు. జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు ఆర్కాశ్యామ విత్తనాలను అందజేస్తూ ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తున్నారు. రంజోల్ తదితర గ్రామాల రైతులు ఈ రకం పంటను సాగు చేసి అధిక దిగుబడి సాధిస్తున్నారు. రైతులు ముందుకు వస్తే ఆర్కా శ్యామ రకం పుచ్చకాయ విత్తనాలను అందజేస్తామని ఉద్యాన పంటల పరిశోధన సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.


బూచినెల్లి గ్రామంలో మామిడి తోటలో అంతరపంటగా వేసిన పుచ్చకాయ సాగు

లాభాలు వస్తున్నాయి

పుచ్చకాయ సాగును రెండేళ్లుగా సాగు చేస్తున్నాను. పెట్టుబడి పోనూ లాభాలు వస్తున్నాయి. తోట వద్దే వ్యాపారులు కొనుగోలు చేయడంతో రవాణా ఖర్చులు కూడా తగ్గాయి. పుచ్చకాయలో మల్చింగ్ విధానంతో అధిక దిగుబడి వస్తుంది. పెట్టుబడి కూడా తగ్గుతుంది. పుచ్చకాయ సాగును మూడుసార్లు కటింగ్ చేసేందుకు అవకాశం ఉంది. నీటి సౌకర్యం ఉన్న రైతులు పుచ్చకాయ సాగు చేసుకుంటే లాభసాటి. శివరాత్రి తరువాత సాగు చేసుకుంటే మంచి డిమాండ్ ఉంటుంది.

– వడ్ల మారుతి, రైతు, బూచినెల్లి

సస్యరక్షణ చర్యలతో దిగుబడులు



జహీరాబాద్ ప్రాంత రైతులు కొన్నేళ్ల నుంచి పుచ్చకాయ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ప్రతి సంవత్సరం విస్తీర్ణం పెరుగుతోంది. సాగులో విత్తనాల ఎంపిక నుంచి కటింగ్ వరకు జాగ్రత్తలు పాటించాలి. సస్యరక్షణ చర్యలు పాటిస్తే దిగుబడులు అధికంగా వస్తాయి. వైరస్ రాకుండా జాగ్రత్త పడాలి. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పుచ్చకాయ సాగు రైతు శ్రమకు తగిన ఫలితాన్ని ఇస్తుంది.

– శైలజ, అగ్రికల్చర్ అధికారిణి, జహీరాబాద్

కనీస వేతనాలను అమలు చేయండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మల్లేశం


మాట్లాడుతున్న మల్లేశం

జహీరాబాద్ టౌన్: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవోను సవరించి కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా జీవో తీసుకురావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రామిక భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికుల జీవోలను పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, వివిధ యూనియన్ల నాయకులు రాజిరెడ్డి, గణేష్, శోభ, నందమ్మ, యశోదమ్మ, సందీప్‌రెడ్డి, నారాయణ, కామయ్యా, ఎలిశా, ప్రభు పాల్గొన్నారు.

ఎంపీఓపై దాడి హేయమైన చర్య


ఝరాసంగం: నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు

- ఎంపీడీఓ సుధాకర్, ఎంపీఓ లక్ష్మయ్య
- ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఝరాసంగం(జహీరాబాద్): నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు ఎంపీఓ శ్రవణ్ కుమార్‌పై దాడి చేసిన ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సుధాకర్, ఎంపీఓ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఎంపీఓపై దాడిని నిరసిస్తూ ఝరాసంగం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన..

హత్నూర(సంగారెడ్డి): నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు సంఘటనకు నిరసనగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం ఎంపీఓలు, ఎంపీడీవోలు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బొల్లారం మున్సిపాలిటీ ఏడో వార్డులో కొనసాగుతున్న చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యతను పాటించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మంత్రి దామోదరను కలిసిన గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా నియమించినందుకు గాను గిరిధర్‌రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.

న్యాప్‌కిన్ వెండింగ్ మిషిన్ అందజేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలకు గచ్చిబౌలి పేస్విఫ్ టెక్నాలజీస్ సంస్థ ఉద్యోగస్తులు రూ.36వేల విలువ జేసే శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ మాట్లాడుతూ బెంగళూర్‌లోని సత్సంగ్ ఫౌండేషన్ సంస్థ తమకు సహాయ, సహకారాలను అందించాయని వివరించారు.

భవానీ మందిరంలో కుంకుమార్చనలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలోని భవానీ భువనేశ్వరి దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు లలిత సహస్ర పారాయణాన్ని చదివారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి ఎల్లమ్మతల్లి ఉత్సవాలు


ముస్తాబైన రేణుకాఎల్లమ్మ దేవాలయం

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని మన్సాన్‌పల్లి గ్రామ శివారులో ఉన్న రేణుకాఎల్లమ్మ అమ్మవారి 7వ వార్షికోత్సవాన్ని ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ నిర్వహించనున్నట్లు అలయ నిర్వాహకులు అంతారం కాదులూరి లక్ష్మి నర్సింహ్మగౌడ్ తెలిపారు. ఉత్సవాలకు మంత్రి దామోదర రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

సన్మార్గంతోనే జీవన ముక్తి

హత్నూర(సంగారెడ్డి): సన్మార్గంలో జీవించడంతోనే ముక్తి సులభమని యానగుంది మాతా మనికేశ్వరి ఆశ్రమ పీఠాధిపతి శివయ్య స్వామిజీ అన్నారు. మండల పరిధిలోని సిరిపురం మాతా మనికేశ్వరి ఓంకార్ ఆశ్రమంలో వీరమ్మ మాతాజీ ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఓంకార ఆశ్రమ పీఠాధిపతి దేవదాస్ స్వామి, వివిధ పీఠాధిపతులు, భక్తులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు నివాళి


మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతిని మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యమాలకు స్ఫూర్తిదాత వీరనారి మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శేఖర్, సంజీవులు, మైపాల్, మాణిక్యం, నర్సింలు, దశరథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: మండల పరిధిలోని సత్యగామ, పెద్దశంకరంపేట మండలంలోని కొత్తపేట, సంగారెడ్డిపేట గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం రాత్రి ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఖేడ్ పీఏసీఎస్ చైర్మన్ శోభారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, పెద్దశంకరంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుసూదన్, పండరిరెడ్డి, యాదవరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

వట్‌పల్లి(అందోల్): అందోలు మండల పరిధిలోని కిచ్చన్నపల్లి గ్రామంలో వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని అలయ అర్చకులు లక్ష్మణచారి బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మాజీ మార్కెట్ చైర్మన్ మల్లిఖార్జున్ కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీపీ రామగౌడ్ పాల్గొన్నారు

◆ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా విఠల్

రాయికోడ్(అందోల్): రాయికోడ్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఒగ్గు విఠల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయికోడ్‌లో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నాట్కరి పండరి, ప్రశాంత్, కోశాధికారిగా కులకర్ణి విఠల్‌రావు, గౌరవ అధ్యక్షుడిగా కాశపురం పెంటయ్య, కార్యదర్శులుగా కొల్లూరు శంకర్, శెట్కార్ సాయిరామ్, సలహాదారులుగా రాములు, గువ్వ గోపాల్, కార్యవర్గ సభ్యులుగా హన్మంతు, రాజ్‌కుమార్, బాబురావు ఎన్నికయ్యారు.

◆ నూజివీడు విత్తనాలతో దిగుబడులు

కోహీర్(జహీరాబాద్): నూజివీడు విన్నర్ 8352 రకం విత్తన్నం మొక్కజొన్న పంటకు చీడపీడలను తట్టుకొనే శక్తి అధికంగా ఉంటుందని తద్వారా అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని నూజివీడుసీడ్స్ రిజనల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దిగ్వాల్ గ్రామంలో మంగళవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ప్రవీన్‌రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ శ్రావణ్, మార్కెటింగ్ ఆఫీసర్ పవన్‌రెడ్డి, రెతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బోరంచ ఆలయ హుండీ లెక్కింపు

మనూరు(నారాయణఖేడ్): జిల్లాలో ప్రసిద్ధి చెందిన బోరంచ నల్లపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ హుండీ ఆదాయం రూ.7,71,618 లక్షలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిన్నారం మండలంలో...

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.13.12లక్షలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈఓ శశిధర్, ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వేణు, లక్ష్మినారాయణ, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మహా పాదయాత్ర


పాదయాత్రలో పాల్గొన్న వీరేశ్వర శివాచార్యులు, భక్తులు

జహీరాబాద్ టౌన్: లోక కల్యాణార్థం ధనసిరి పీఠాధిపతి వీరేశ్వర శివాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీశైల క్షేత్రం మహా పాదయాత్ర మంగళవారానికి ఆరవ రోజుకు చేరుకుంది. మొగుడంపల్లి మండలంలోని ధనసరి గ్రామం నుంచి 1200 మంది భక్తులతో కలిసి శివాచార్యులు మహా పాదయాత్ర ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి తరువాత ఈ పాదయాత్ర కొనసాగుతుంది. 10 రోజుల పాటు 380 కిలో మీటర్ల వరకు కొనసాగే పాదయాత్ర అచ్చంపేటకు చేరుకుంది, మార్గమధ్యలో మందిరాలను దర్శించుకుంటూ ముందుకు సాగుతున్నారు. పాదయాత్రలో బీఆర్ఎస్ మండల నాయకులు మల్‌శెట్టి, మాజీ సర్పంచ్ హబ్సిరాజు, ఎస్ఆర్ఐ రవి, జగన్నాథ్, ఎంపీటీసీ బాబు, మల్లికార్జున్‌రెడ్డి, ఆశోక్, దేవరాజ్, సంతోష్, విజయ్, నాగేష్, వీరేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

24 నుంచి హోళీ మహోత్సవాలు

నారాయణఖేడ్: మండల పరిధిలోని కొండాపూర్ శివార్‌సందు తండాలోని కాళికామాత ఆలయంలో ఈ నెల 24 నుంచి హోళీ పండుగ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతి జగదీశ్వరానంద మహారాజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతర మహోత్సవాల్లో భాగంగా 24వ తేదీన కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన బంజారాలతో బంజారా సంస్కృతి, సాంప్రదాయాలతో హోళీ, లెంగి, పరదా ఆటపాటల ప్రదర్శన, ప్రవచనాలు, 25న అఖండహరినామ సప్తాహ, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బెల్టు దుకాణాలపై దాడులు


స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

నారాయణఖేడ్: అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్, కల్లు దుకాణాలపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. డీటీఎఫ్ సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బోరంచ గ్రామంలో గొల్లపల్లి రాములు, బైండ్ల లక్ష్మయ్య గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో మంగళవారం బెల్ట్ దుకాణాలపై దాడులు చేసి 6.84లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిజాంపేట్ మండలం పరిధిలోని మునిగేపల్లిలో సాయాగౌడ్ నిర్వహిస్తున్న కల్లు దుకాణంపై దాడులు నిర్వహించి 78లీటర్ల కల్లును ధ్వంసం చేశారు. ఈ మేరకు ముగ్గురుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు హన్మంతు, అనుదీప్, సిబ్బంది అంజిరెడ్డి, శాంత తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆరుగురిని సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆది, సోమవారాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో అదుపులోకి తీసుకున్న ఆరుగురిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.